ఇస్రో ప్రయోగాలు.. స్క్రాం ఇంజిన్ల ప్రయోజనాలు

ప్రశ్న: భారతదేశ విద్యుత్ రంగంలో స్మార్ట్‌గ్రిడ్లు ఏ విధంగా ఉపయోగకరంగా ఉండగలవో, వాటి అమల్లో ఉన్న సమస్యలను వివరించండి.

జవాబు:

- దేశంలో విద్యుత్ వినియోగం రోజు రోజుకు పెరిగిపోతున్నది. దేశంలో దాదాపుగా 60 శాతం విద్యుత్‌ను థర్మల్ పవర్ స్టేషన్స్ నుంచి ఉత్పత్తి చేస్తున్నారు. దీని కోసం అధికంగా బొగ్గు సహజ వాయువు, ముడి చమురుపై ఆధారపడాల్సిన అవసరం అధికమవుతుంది. దీనివల్ల పర్యావరణంలో గ్రీన్‌హౌస్ ఉద్గారాలు పెరగడంతో పాటు ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో 25 శాతం వృథా అవుతుంది.
- విద్యుత్ సరఫరాలో సంప్రదాయక వినియోగం మూలంగా ఉత్పత్తి అయిన విద్యుత్ శక్తిని సరైన రీతిలో పంపిణీ చేయడంలో జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల నష్టం వాటిల్లుతుంది.
- విద్యుత్ ఉత్పత్తి, సరఫరాలో మార్పులు తీసుకొచ్చేలా శక్తిని వినియోగించే సామర్థ్యం పెరిగే విధంగా ఒక వినూత్న సాంకేతిక వ్యవస్థలను తయారు చేసే పద్ధతులను స్మార్ట్‌గ్రిడ్లుగా పిలవవచ్చు.
- వీటిని సమాచార సాంకేతికతతో కమ్యూనికేషన్ వ్యవస్థలతో అనుసంధానం చేసి ఆధునిక విద్యుత్ గ్రిడ్‌లను సృష్టించడం వల్ల వినియోగదారులకు పారదర్శకతతో కూడిన పంపిణీ వ్యవస్థలను తయారు చేయవచ్చు.
- దేశంలో ఇతర పునరుత్పాదక శక్తి వనరులతో అనుసంధానం చేసి వాటి వినియోగం, ఉత్పత్తులను పెంచవచ్చు.
- నూతనంగా రూపొందుతున్న స్మార్ట్ సిటీ వంటి నగరాల్లో చిన్న శక్తి ఉత్పాదక వనరులను పట్టణ నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసి ఒక రియల్ టైం ఎనర్జీ ఆప్టిమైజేషన్ వ్యవస్థను సృష్టించేందుకు వీలు కలుగుతుంది.

స్మార్ట్‌గ్రిడ్ అమలులో ఉన్న సవాళ్లు

- వాటి నియంత్రణలో ఉన్న సమస్యలు: స్మార్ట్ వినియోగంలో అధికంగా సాంకేతికతతో కూడిన వ్యవస్థలు ఉండటం వల్ల వాటికి అవసరమైన నైపుణ్యం ప్రస్తుతం అందుబాటులో లేదు.
- **సైబర్ భద్రత:** వీటిని ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ వ్యవస్థలతో అనుసంధానించడం వల్ల భవిష్యత్తులో సైబర్ మోసాలకు గురయ్యే అవకాశం ఉంది.
- ఆర్థికపరమైన అంశాలు: వీటి వినియోగం వల్ల అధిక ప్రయోజనాలు ఉన్నప్పటికీ వీటిని అమలు పరచడానికి కావాల్సిన ఆర్థిక వనరుల వల్ల ప్రభుత్వంపై అదనపు భారం పడే అవకాశం ఉంది.
- పై విధంగా విద్యుత్ రంగంలో స్మార్ట్‌గ్రిడ్‌ల వినియోగంలో స్వల్ప సమస్యలను అధిగమించినట్లయితే విద్యుత్ వినియోగంలో పారదర్శకతను పెంచడంతో పాటు నష్టాలను నివారించవచ్చు. అంతేకాకుండా పర్యావరణానికి హాని కలిగించే ఉద్గారాలను తగ్గించడం ద్వారా సుస్థిర అభివృద్ధికి దారి తీస్తుంది.

ప్రశ్న: స్క్రాంజెట్ ఇంజిన్ అంటే ఏమిటి? స్క్రాంజెట్ ఇంజిన్ ద్వారా సమకూరే ప్రయోజనాలు ఏమిటి?

జవాబు:

- ఉపగ్రహాలు కక్ష్యలోకి ప్రవేశించే ప్రక్రియలో భాగంగా వినియోగించే లాంచ్ వెహికల్‌లో ప్రస్తుతం అమల్లో ఉన్న ఆక్సీకరణతో కూడిన ప్రొపల్షన్ సిస్టంలో ఎయిర్ బ్రీతింగ్ వ్యవస్థను ఉపయోగించే భాగంలో తయారు చేసిన దాన్నే స్క్రాంజెట్ ఇంజిన్ అని పిలుస్తారు.
- రాంజెట్, స్క్రాంజెట్ అనేవి స్పేస్ ఏజెన్సీల ద్వారా రూపొందించిన ఎయిర్ బ్రీతింగ్ ఇంజిన్లు. ఈ ఇంజిన్లో ప్రధానంగా హైడ్రోజన్‌ను ఇంధనంగా, ఆక్సిజన్‌ను ఆక్సీకరణగా వినియోగించుకుంటుంది. కానీ అవసరమైన ఆక్సీకరణ వాతావరణం నుంచి గ్రహిస్తుంది.
- సూపర్ సోనిక్ కంబషన్ రాంజెట్ ఇంజిన్‌కు కొన్ని రకాల మెరుగులు చేయడం వల్ల రూపొందించింది. రాంజెట్ ఇంజిన్ లాంచింగ్ వెహికల్ రొటేటింగ్ కంప్రెషన్‌ను వినియోగించకుండా వాతావరణంలో నుంచే వచ్చే గాలి సాంద్రత పెంచేందుకు లాంచింగ్ వెహికల్ ఫార్వర్డ్ మోషన్ వినియోగించుకుంటుంది.
- ఈ విధంగా కంబషన్ చాంబర్‌లోకి ప్రవేశించిన గాలి ఇంధనంతో కలిసి అవసరమైన శక్తిని కల్పిస్తుంది. రాంజెట్ ఇంజిన్ mach 3 నుంచి mach 6 వేగంతో కూడిన ఒక సమర్థవంతమైన వ్యవస్థగా పని చేస్తుంది.
- స్క్రాంజెట్ ఇంజిన్ అనేది రాంజెట్ ఇంజిన్ కంటే ఎక్కువ వేగంతో పనిచేస్తూ సూపర్‌సోనిక్ కంబషన్ ప్రేరేపిస్తుంది. అందుకే దీన్ని సూపర్ సోనిక్ కంబసన్ స్క్రాంజెట్ అని పిలుస్తారు.
- స్క్రాంజెట్ ఇంజిన్ ద్వారా సమకూరే ప్రయోజనాలు
- సాధారణ లాంచింగ్ వెహికల్స్‌లో ఉపయోగించే ఇంజిన్ స్థానంలో దీన్ని ఉపయోగించడం వల్ల అదనంగా ఆక్సిజన్ సరఫరా ఉండదు. కాబట్టి ఖర్చును తగ్గించడంతో పాటు అవసరమైన సామగ్రి బరువును పెంచే వీలును కల్పిస్తుంది.
- వాతావరణంలోని ఆక్సిజన్‌ను ఆక్సీకరణిగా వినియోగించడం వల్ల సుదూరాలకు సంబంధించి అంతరిక్ష ప్రయోగాలకు ఇది మేలు చేస్తుంది.
- స్క్రాంజెట్ ఇంజిన్ పునర్వినియోగ లాంచింగ్ వెహికల్ తయారీ ప్రక్రియలో భాగంగా ఉపయోగపడతాయి.
- పై విధంగా ఇస్రో భవిష్యత్తులో ప్రయోగించే నూతన అంతరిక్ష కార్యక్రమాలకు స్క్రాం ఇంజిన్లు అనేక ప్రయోజనాలు చేకూర్చనున్నాయి.



ప్రకాశ్,
ఏమర్స్ విల్
హైదరాబాద్

ఉపరాష్ట్రపతి

- భారత రాజ్యాంగంలోని 5వ భాగంలో ప్రకరణ 63 నుంచి 69 వరకు ఉపరాష్ట్రపతికి సంబంధించి సమగ్రమైన వివరణ ఉంది. ఈ పదవిని అమెరికా ఉపాధ్యక్షుడు పదవితో పోల్చవచ్చు.
- నిబంధన 63 ప్రకారం భారతదేశానికి ఒక ఉపరాష్ట్రపతి ఉంటారు. భారత రాజ్యాంగ రచనా సంఘం మొదట ఉపరాష్ట్రపతి పదవిని కల్పించలేదు. అయితే రాజ్యాంగ పరిషత్తు ముఖ్య సలహాదారుడైన బి.ఎన్.రావు సూచనలు చేశారు. రాష్ట్రపతి మరణించినా, సెలవు తీసుకున్నా విధులను నిర్వర్తించే పరిస్థితి లేకపోయినా కొత్త రాష్ట్రపతి ఎన్నిక అయ్యేంతవరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పార్లమెంట్‌లోని సభాధ్యక్షులు ఒక కమిషన్‌గా ఏర్పడి, కేంద్ర ప్రభుత్వ పరిపాలన కొనసాగించాలని సూచించారు. ఆ తర్వాత జరిగిన చర్చల్లో హెచ్.సి. కామత్ మొదలగువారు ఉపరాష్ట్రపతి పదవిని సృష్టించడానికి కృషి చేశారు.

ఉపరాష్ట్రపతి – అర్హతలు

- ప్రకరణ 66లో ఉపరాష్ట్రపతి అర్హతలను తెలిపారు.
- భారతీయ పౌరుడై ఉండాలి.
- 35 సంవత్సరాలు నిండి ఉండాలి
- రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక కావడానికి కావలసిన ఇతర అర్హతలు ఉండాలి

షరతులు

- ఉపరాష్ట్రపతి పదవికి పోటీచేస్తున్న అభ్యర్థి నామినేషన్ పత్రాన్ని ఉపరాష్ట్రపతిని ఎన్నుకునే నియోజక గణంలోని 20 మంది సభ్యులు ప్రతిపాదించాలి. మరొక 20 మంది సభ్యులు బలపరచాలి. అలాగే 15,000 రూపాయలు ధరావత్తు చెల్లించాలి.

ఎన్నిక

ప్రకరణ 66 ప్రకారం పార్లమెంట్ ఉభయసభల సభ్యులు (నామినేటెడ్‌తో సహా) నైష్పత్రిక ప్రాతినిధ్య పద్ధతిలో ఎన్నుకుంటారు. మౌలిక రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ఉపరాష్ట్రపతిని ఎన్నుకునే ఏర్పాటు ఉండేది. 1961లో 11వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ పద్ధతిని మార్చారు.

పదవీకాలం

- ప్రకరణ 67 ప్రకారం ఉపరాష్ట్రపతి పదవిలోకి ప్రవేశించిన రోజు నుంచి 5 సంవత్సరాలు పదవిలోఉంటాడు. రెండు పర్యాయం పోటీ చేయవచ్చు. ఈ విషయం గురించి రాజ్యాంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించలేదు.

ఉపరాష్ట్రపతి పదవి – ఖాళీ ఏర్పడే పద్ధతి

- పదవీకాలం పూర్తి అయినప్పుడు, రాజీనామా చేసినప్పుడు (ఉపరాష్ట్రపతి రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి ఇస్తాడు), తొలగించినప్పుడు, సుప్రీంకోర్టు ఉపరాష్ట్రపతి ఎన్నిక తీర్పు చెల్లదని చెప్పినప్పుడు, మరణించనప్పుడు

తొలగించే పద్ధతి

- ప్రకరణ 67లో తెలిపిన పద్ధతి ప్రకారం ఉపరాష్ట్రపతిని తొలగిస్తారు. ఇది మహాభియోగ తీర్మాన ప్రక్రియకాదు. ఇది ఒక సాధారణ పద్ధతి. ఉపరాష్ట్రపతి తొలగించడానికి ప్రత్యేక కారణాలను రాజ్యాంగంలో ప్రస్తావించలేదు. కాని రాజ్యాంగ ఉల్లంఘన మొదట రాజ్యసభలో మాత్రమే ప్రవేశపెట్టాలి. 14 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వాలి. ఈ తీర్మానాన్ని రాజ్యసభ మొత్తం సభ్యులతో మెజారిటీ సభ్యుల చేత ఆమోదిస్తే ఆ తర్వాత లోక్ సభ కూడా ఈ తీర్మానానికి అంగీకారం తెలిపితే ఉపరాష్ట్రపతిని తొలగిస్తారు.
- ఇంత వరకు ఏ ఉపరాష్ట్రపతిని కూడా తొలగించలేదు.

మీకు తెలుసా

దేశంలో మహిళా ముఖ్యమంత్రులు

- భారతదేశంలో ఇప్పటివరకు 16 మంది మహిళలు ముఖ్యమంత్రులుగా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. ఢిల్లీకి ఆతిశీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 17వ మహిళా ముఖ్యమంత్రి అయ్యారు.
- తొలి మహిళా ముఖ్యమంత్రి సుచేత కృపలాని. ఈమె ఉత్తరప్రదేశ్ రాష్ట్ర సీఎంగా 1963, అక్టోబర్ 2న ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యాంగ పరిషత్తులో కూడా ఆమె సభ్యురాలిగా వ్యవహరించారు. ఆమె భర్త జేబీ కృపలాని. దేశంలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన తొలి వ్యక్తి ఈయనే.
- దేశంలో సుదీర్ఘ కాలం సీఎంగా పని చేసిన ఘనత షీలా దీక్షిత్‌కు దక్కుతుంది. ఆమె ఢీల్లీ కేంద్రపాలిత ప్రాంతానికి 15 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా సేవలందించారు. ఆ తర్వాతి స్థానం జయలలితదే.
- తమిళనాడుకు జయలలిత సీఎంగా వ్యవహరించారు. పదవిలో ఉండగా మరణించిన తొలి మహిళా సీఎం ఆమెనే.
- అతి తక్కువ కాలం సీఎంగా ఉన్న మహిళ జానకీ రామచంద్రన్. కేవలం 23 రోజుల పాటు పదవిలో కొనసాగారు. ఇప్పటి వరకు కేవలం 12 రాష్ట్రాల, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో మాత్రమే మహిళలు ముఖ్యమంత్రులుగా విధులు నిర్వర్తించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ఏ మహిళ కూడా సీఎంగా నియామకం కాలేదు.

వివిధ రాష్ట్రాల మహిళా ముఖ్యమంత్రుల జాబితా

- సుచేత కృపలాని, మాయావతి – ఉత్తరప్రదేశ్
- నందిని సత్పతి – ఒడిశా
- శశికళ ఖకోదర్ – గోవా
- అన్వరా తైమూర్ – అసోం
- జానకీ రామచంద్రన్, జయలలిత – తమిళనాడు
- రాజిందర్ కౌర్ భట్టల్ – పంజాబ్
- రబ్రీదేవి – బీహార్
- సుష్మాస్వరాజ్, షీలాదీక్షిత్– ఢిల్లీ
- ఉమాభారతి – మధ్యప్రదేశ్
- వసుంధర రాజే – రాజస్థాన్

రాజేంద్రశర్మ , హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

ఏఐఏటీఎస్ఎల్‌లో...

ఎయిర్ ఇండియా ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఐఏటీఎస్ఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 208
- **పోస్టులు:** ర్యాంప్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, యుటిలిటీ ఏజెంట్ కమ్ ర్యాంప్ డ్రైవర్, హ్యాండీమ్యాన్/హ్యాండీ ఉమెన్
- **అర్హతలు:** ఐటీఐ, డిప్లొమా, పదోతరగతితోపాటు హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీ:** అక్టోబర్ 7
- **వెబ్‌సైట్:** https://www.aiasl.in

ఏవీఎన్ఎల్‌లో...

రక్షణశాఖ పరిధిలోని ఆర్మ్‌డ్ వెహికిల్స్ నిగమ్ లిమిటెడ్ (ఏవీఎన్ఎల్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 81
- **పోస్టులు:** జూనియర్ మేనేజర్, డిప్లొమా టెక్నీషియన్, అసిస్టెంట్, జూనియర్ టెక్నీషియన్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 11
- **వెబ్‌సైట్:** https://avnl.co.in

ఐఐటీ బాంబేలో...

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 13
- **పోస్టులు:** స్టూడెంట్ కౌన్సెలర్, జూనియర్ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్, ప్రైమరీ టీచర్, టెక్నికల్ సూపరింటెండెంట్, టెక్నికల్ ఆఫీసర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 9
- **వెబ్‌సైట్:** https://www.iitb.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: తెలంగాణ చరిత్ర, పాలిటీ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ఆసియాలో తొలి లో-కార్బన్ జింక్‌ను విడుదల చేసిన కంపెనీ?

సెప్టెంబర్ 18 తరువాయి..

13. 2024, వింటర్ ఒలింపిక్స్‌కు ఏ నగరం ఆతిథ్యం ఇచ్చింది?
    1) సాల్ట్‌లేక్ సిటీ 2) పారిస్
    3) లండన్ 4) న్యూయార్క్
14. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సొరంగం షింకున్ లా టన్నెల్‌ను ఏ రాష్ట్రంలో లేదా కేంద్రపాలిత ప్రాంతంలో నిర్మించనున్నారు?
    1) లడఖ్ 2) జమ్మూకశ్మీర్
    3) హిమాచల్ ప్రదేశ్
    4) ఉత్తరాఖండ్
15. పారాగ్లైడింగ్ ప్రపంచ కప్ 2024 ఏ దేశంలో జరగనుంది?
    1) బ్రెజిల్ 2) స్పెయిన్
    3) ఇండియా 4) అర్జెంటీనా
16. 2023-24 సంవత్సరానికి రాజభాష గౌరవ సమ్మాన్‌తో గౌరవించబడిన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కేంద్ర సంస్థ పేరు?
    1) HPCL – Visakha Refinery
    2) NTPC Simhadri
    3) 1 సరైనది
    4) 1, 2 సరైనవి
17. కేంద్ర సమాచార మంత్రి అశ్విని వైష్ణవ్ భారతదేశంలో 500వ కమ్యూనిటీ రేడియో స్టేషన్‌ను ఇటీవల ఎక్కడ ప్రారంభించారు?
    1) మిజోరం 2) అసోం
    3) సిక్కిం 4) మేఘాలయ
18. ఇటీవల మరణించిన క్యాథలిక్ మతగురువు ఫాదర్ ఫ్రాన్సిస్ డి బిట్టో బైబిల్‌ను ఏ భాషలోకి అనువదించారు?
    1) తెలుగు 2) అస్సామి
    3) మరాఠీ 4) బెంగాలీ
19. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా వృక్షారోపణ అభియాన్ 2024ను ఎక్కడ ప్రారంభించారు?
    1) ధన్‌బాద్ 2) రామగుండం
    3) కొర్డా 4) నైవేలీ
20. డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ఇటీవల ఏ రాష్ట్రంలో భారీ లిథియం నిల్వలను గుర్తించారు?
    1) కర్ణాటక 2) ఆంధ్రప్రదేశ్
    3) తెలంగాణ 4) కేరళ

జవాబులు

13.1	14.1	15.3	16.4
17.1	18.3	19.1	20.1

1. భారతీయ జనౌషధ కేంద్రాలను ఎప్పటిలోగా ప్రారంభించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది?
    1) 2025, మార్చి 31
    2) 2026, మార్చి 31
    3) 2027, మార్చి 31
    4) 2028, మార్చి 31
2. ప్రభుత్వం ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీం 2024, కాలవ్యవధిని రెండు నెలల పాటు సెప్టెంబర్ 30 వరకు పొడిగించింది. అయితే ఈ ఖర్చును ఎంత పెంచింది?
    1) రూ. 578 కోట్లు
    2) రూ. 778 కోట్లు
    3) రూ. 878 కోట్లు
    4) రూ. 678 కోట్లు
3. NDRF కోసం రూ.470.50 కోట్లతో పథకాన్ని ప్రభుత్వం ఆమోదించింది?
    1) మిషన్ 2) మేనేజ్‌మెంట్
    3) మిత్ర 4) మాస్టర్
4. అశ్విని వైష్ణవ్ భారతదేశం ఎన్నో కమ్యూనిటీ రేడియో స్టేషన్‌గా అప్నా రేడియో 90.0 FM ను ఐఐఎంసీ ఐజ్వాల్‌లో ప్రారంభించారు?
    1) 100 2) 150
    3) 200 4) 500
5. బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు?
    1) ఆనంద్ సింగ్ 2) డీకే మురళీ
    3) రాకేష్ చోప్రా 4) బ్రిజేశ్ దీక్షిత్
6. 328 రష్యన్ నేవీ డే వేడుకలో పాల్గొనేందుకు సెయింట్ పీటర్స్ బర్గ్‌కు చేరుకున్న భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్ లైన్ ఫ్రిగేట్ ఏది?
    1) ఐఎన్ఎస్ విక్రాంత్
    2) ఐఎన్ఎస్ తబర
    3) ఐఎన్ఎస్ రాజ్‌పుత్
    4) ఐఎన్ఎస్ శైవక్
7. భారతదేశంలో మొదటి భూగర్భ మ్యూజియంను ఇటీవల ఎక్కడ ప్రారంభించారు?
    1) హుమాయూన్ టూంబ్
    2) సికిందర్ లోడీ టూంబ్
    3) ఇత్మాడ్ – ఉద్ – దౌలా టూంబ్
    4) పైవేవీ కావు
8. ఇటీవల నీతి ఆయోగ్ విధానం ఆధారంగా జీఆర్ఐటీ థింక్ ట్యాంక్‌ను ఏ రాష్ట్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది?
    1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
    3) కర్ణాటక 4) గుజరాత్
9. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాల్గొన్న క్వాడ్ విదేశాంగ మంత్రి సమావేశం ఏ దేశంలో జరిగింది?
    1) పారిస్ 2) సింగపూర్
    3) టోక్యో 4) దుబాయ్
10. 2024, జూలై 27న పారిస్ ఒలింపిక్స్ సందర్భంగా ఇండియా హౌస్‌ను ఎవరు ప్రారంభించారు?
    1) నీతా అంబానీ 2) నరేంద్ర మోదీ
    3) అమిత్ షా 4) ఎస్ జైశంకర్
11. ఇటీవల జార్జ్ రస్సెల్ అనర్హత తర్వాత బెల్జియం గ్రాండ్ ప్రీ విజేత ఎవరు?
    1) కార్లోస్ అల్కారజ్
    2) మ్యాక్స్ వెర్‌స్టాపెన్
    3) డేనియల్ రికార్డో
    4) లూయిస్ హామిల్టన్
12. గగన్‌యాన్ వ్యోమగాములు ఏ సంయుక్త మిషన్‌తో ఐఎస్ఎస్‌కి ప్రయాణిస్తారు?
    1) ESA 2) NASA
    3) JAXA 4) Roscosmos
13. దేశంలో గత ఐదేళ్లలో (2019-2023) ఎన్ని పులులు చనిపోయాయి?
    1) 428 2) 528
    3) 628 4) 728
14. అసోం రైఫిల్స్ కొత్త డైరెక్టర్ జనరల్ ఎవరు?
    1) వికాస్ లేఖరా
    2) హెచ్ఎస్ ధలీవాల్
    3) కేవీ సుబ్రహ్మణ్యం
    4) సంజీవ్ కృష్ణన్
15. ఇటీవల ఆసియాలో మొదటి లో-కార్బన్ జింక్‌ను ఏ కంపెనీ విడుదల చేసింది?
    1) జిందాల్ గ్రూప్
    2) అదానీ గ్రూప్
    3) హిందుస్థాన్ గ్రూప్
    4) టాటా గ్రూప్

జవాబులు

1.3	2.2	3.3	4.4
5.2	6.2	7.1	8.4
9.3	10.1	11.4	12.2
13.3	14.1	15.3	

1. గ్రీన్‌ఫీల్డ్/బ్రౌన్ ఫీల్డ్ సైట్లలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో, ప్లగ్ అండ్ ప్లే సౌకర్యంతో సహా 2027-28 వరకు ఏడేళ్ల కాలానికి రూ.4,445 కోట్లకు ప్రభుత్వం ఎన్ని పీఎం మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ రీజియన్, అపెరల్ (పీఎం మిత్ర) పార్కులకు ఆమోదం తెలిపింది?
    1) 5 2) 6 3) 7 4) 8
2. 2024, జూలైలో విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్ టోక్యోలోని యెడోగవా వార్డులో ఏ విగ్రహాన్ని ఆవిష్కరించారు?
    1) బీఆర్ అంబేద్కర్
    2) సర్దార్ పటేల్
    3) ఏపీజే అబ్దుల్ కలాం
    4) మహాత్మాగాంధీ
3. ఇండియా సిమెంట్స్‌లో కంపెనీ ప్రమోటర్లు – దాని సహచరుల నుంచి రూ.3945 కోట్లకు 32.72 శాతం వాటాను ఏ సిమెంట్ కంపెనీ కొనుగోలు చేయనుంది?
    1) ఏసీసీ సిమెంట్
    2) అల్ట్రాటెక్ సిమెంట్
    3) జేకే సిమెంట్
    4) బినాని సిమెంట్
4. పర్యావరణ అనుకూల జీవనశైలికి సంబంధించిన ప్రవర్తన మార్పులను ప్రేరేపించే ఉత్పత్తులు, సేవలకు సంబంధించిన ఆలోచనలను ఆహ్వానించడం కోసం 4 లైఫ్ పోర్టల్‌ను ఎవరు ప్రారంభించారు?
    1) అమిత్ షా
    2) రాజ్‌నాథ్ సింగ్
    3) నితిన్ గడ్కరీ
    4) భూపేంద్ర యాదవ్
5. 2024, జూలైలో ప్రతిష్ఠాత్మక రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ, లండన్ యూకే ఫెలోగా ఎవరు చేరారు?
    1) డా. సురేంద్రగోపాల్ శ్రీధర్
    2) డా. అనురాధ గుప్తా
    3) డా. ఉపేంద్ర తివారీ
    4) నవీన్ మిశ్ర
6. 2024, జూలైలో విశేషమైన విజయాన్ని సాధించినందుకు వార్తల్లో కనిపించిన జియారాయ్ కింది క్రీడల్లో దేనికి సంబంధించినది?
    1) ఆర్చరీ 2) బ్యాడ్మింటన్
    3) స్విమ్మింగ్ 4) టెన్నిస్
7. ఏ దేశంలోని సాడో బంగారు గని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా నమోదు చేయబడింది?
    1) సౌత్ కొరియా 2) చైనా
    3) జపాన్ 4) ఫ్రాన్స్
8. టేబుల్ టెన్నిస్‌లో ఒలింపిక్స్ రౌండ్ ఆఫ్ 16కి చేరుకున్న మొదటి భారతీయులు ఎవరు?
    1) ప్రీతిక కుమారి
    2) శ్రీజ ఆకుల 3) పియా సింగ్
    4) మనికా బాత్రా
9. 54వ ఇంటర్నేషనల్ ఫిజిక్స్ ఒలింపియాడ్ 2024లో భారతదేశం నుంచి పాల్గొన్న వారిలో ఎవరు బంగారు పతకాలను గెలుచుకున్నారు?
    1) ఆకర్ష రాజ్ సహాయ్, భవ్య తివారీ
    2) వేద్ లహోతీ, జైవీర్ సింగ్
    3) రిథమ్ కెడియా, వేద్ లహోతీ
    4) రిథమ్ కెడియా, ఆకర్ష రాజ్ సహాయ్
10. బ్రేకింగ్ రాక్స్ అండ్ బారియర్స్ పుస్తక రచయిత ఎవరు?
    1) అరుంధతి రాయ్
    2) సల్మాన్ రష్దీ
    3) సాల్మియా టీటీ
    4) సుదీప్త సేన్ గుప్తా
11. 2024 పారిస్ ఒలింపిక్స్ నిష్క్రమణ తర్వాత రిటైర్ అయిన భారత టెన్నిస్ లెజెండ్ ?
    1) రోహన్ బోపన్న
    2) శ్రీజ ఆకుల
    3) లియాండర్ పేస్
    4) మహేశ్ భూపతి
12. 54వ అంతర్జాతీయ ఫిజిక్స్ ఒలింపియాడ్‌లో భారతదేశ ర్యాంక్ ఎంత?
    1) 1 2) 2 3) 3 4) 4

జవాబులు

1.3	2.4	3.2	4.4
5.1	6.3	7.3	8.4
9.3	10.4	11.1	12.4

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

అమ్నెస్టీ ఇంటర్నేషనల్

ప్రపంచదేశాల్లో మానవ హక్కులను పరిరక్షించడానికి ఈ సంస్థ ముఖ్య లక్ష్యం. చీకటిని నిందించకుండా చిరుదీపాన్ని వెలిగించడం ఉత్తమం అనేది దీని మోటో. ఈ సంస్థను 1961లో ఇంగ్లండ్‌కు చెందిన పీటర్ బెన్సన్ ఏర్పాటు చేశారు. దీని ప్రధాన కార్యాలయం లండన్‌లో ఉంది. ప్రపంచంలో ఎక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరిగినా ఈ సంస్థ స్పందిస్తుంది. ఇందుకు గుర్తుగా ఈ సంస్థ కృషికి 1977లో నోబెల్ శాంతి బహుమతి లభించింది.

ఇంటర్నేషనల్ క్రిమినల్ పోలీస్ ఆర్గనైజేషన్

అంతర్జాతీయంగా జరిగే నేరాలను, అంతర్జాతీయ క్రిమినల్స్‌ను, వారి చర్యలను నిలువరించడానికి సభ్యదేశాల్లోని పోలీస్ యంత్రాంగంతో కలసి పనిచేయడం ఈ సంస్థ ముఖ్య లక్ష్యం. 1996లో దీనికి ఐక్యరాజ్య సమితి సాధారణ సభలో పరిశీలక హోదా కల్పించారు. దీన్ని 1923, సెప్టెంబర్ 7న స్థాపించారు. ఈ సంస్థ ప్రధాన కార్యాలయం ఫ్రాన్స్‌లోని లయోన్స్‌లో ఉంది. ఈ సంస్థలో 192 సభ్యదేశాలు ఉన్నాయి.